# 2026 ఖరీఫ్ నాటికి సారునీరు అందేలా సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :** 2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళి కతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తిరుమలాయపాలెం

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శుక్రవారం | 24 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 4





# 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి
- నిబంధనల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- సానుకూల చర్చల ద్వారా అభివృద్ధి పనులకు భూసేకరణ పూర్తి చేయాలి
- రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో

మిగతా 2 లో...



# కాంగ్రెస్ కార్యాలయానికి భూమి కేటాయింపు

- సీఎం రేవంత్ రెడ్డికి డీసీసీ కార్యాలయం కోసం మంత్రి తుమ్మల విన్నపం
- స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం
- బుర్హాన్ పురంలోని ఎన్ఎస్పి సర్వేనెంబర్ 93 లో ఎకరం స్థలం కేటాయింపు
- సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయానికి ప్రభుత్వ భూమి ఎకరం కేటాయిస్తూ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఖమ్మం నగరంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పాత భవనం కావడం,అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో నూతన కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు చేయాలని మంత్రి తుమ్మలకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ 21 ఫిబ్రవరి 2024 న వినతి పత్రం అందజేశారు. దీంతో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఖమ్మం నగరంలోని బురాన్ పురం లో గల ఎన్ఎస్పి స్థలం సర్వేనెంబర్ 93లో ప్రభుత్వ భూమి కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపారు. నూతన కార్యాలయం నిర్మాణానికి ఎన్.ఎస్పీ లో ఎకరం భూమి కేటాయింపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. నూతన జిల్లా పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

# మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే రాగమయి

- కెరియర్ పై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే
- 50 కంపెనీలు, 3వేల మందికి ఉపాధి



**సత్తుపల్లి, అక్టోబర్23, (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు గురువారం కెరియర్ పై అవగాహన, ఇంటర్వ్యూ లో ఎలా నెగ్గాలి, అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ గెలుపు వచ్చేంతవరకు పోరాడాలని,చిన్న జాబు అయిన పర్వాలేదు అని మొదటగా జాయిన్ అయ్యి మన నిజాయితీ తో భవిష్యత్తుకు ఇంకా పునాదులు వేయవచ్చని, ప్రతి విషయాన్ని గట్టిగా ప్రయత్నించాలని,విజయం సాధించేంతవరకు వదిలిపెట్టకూడదని, నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు 30 కంపెనీలతో మూడు వేల మందికి ఉపాధి కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు. నేను చదివిన చదువు ఏంటి,నేను చేసే ఉద్యోగం ఏంటి,అనే ఫీలింగ్ లేకుండా ఇంటర్వ్యూకు ఎలా వెళ్లాలి,వాళ్ళు అడిగే క్వశ్చన్స్ కు ఆన్సర్ ఎలా ఇవ్వాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఈనెల 26న రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగులంతా

మిగతా 2 లో...

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి... )

జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని,భవిష్యత్తును స్థిరపరచుకోవాలని తెలియజేశారు. నేను ఒక డాక్టర్ గా 16వేల రూపాయలకు ఉద్యోగంలో జాయిన్ అయినాను. ఇప్పటికీ చదువుకుంటూనే నాలెడ్జ్ పెంచుకుంటున్నాను. ఒక ఎమ్మెల్యేగా నన్ను కూడా ఇంటర్వ్యూ చేశారు అన్నిట్లల్లో నేను విజయం సాధించి ఈరోజు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 9700 ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయని, అర్హతను బట్టి ఉద్యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## 2026 ఖరీఫ్ నాటికి సారునీరు అందేలా సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి.

(మొదటి పేజీ తరువాయి... )

మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం లలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు లూథర్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాల రావు (సూరి) నీ పరామర్శించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ సభ్యులు





**మధిర, ప్రజాజ్యోతి:** ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి) నీ మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీ వీ, గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కోశాధికారి యడవల్లి శ్రీధర్, జాయింట్ సెక్రటరీ, చారుగుండ్ల నరసింహమూర్తి, బాణాల శంకరాచారి. తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు

# 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి... )

నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులలో కొన్ని దరఖాస్తులు మాత్రమే భూ భారతిలో అప్ డేట్ కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు.అటవీ – రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు.ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.నూతన అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి అసైన్మెంట్ కమిటీకి పంపాలని అన్నారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.మండలంలో తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఏ సిబ్బంది కూడా తప్పు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం,జవహార్ ఎత్తిపోతల పథకం,ఎస్సారెస్పీ స్టేజి 2 వంటి నీటి పారుదల ప్రాజెక్టు పనుల భూ సేకరణ పై కలెక్టర్ చర్చించారు. పెండింగ్ ఎంజాయ్ మెంట్ సర్వే వేగంగా పూర్తి చేయాలని, మెరుగైన పరిహారం అందుతుందని రైతులను ఒప్పించి సర్వే పూర్తయ్యేలా చూడాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13 పనులు పూర్తి కావడం చాలా కీలకమని, దీనికి సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులతో సానుకూలంగా చర్చించి వారికి మెరుగైన పరిహారం అందించి భూ సేకరణ జరిగేలా చూడాలని అన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవసరమైన భూ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు.భూ సర్వే పనులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ సంబంధిత మండల సర్వేయర్ తో సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజులలో పెండింగ్ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు.మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీ సేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ శాఖల వద్ద అందుబాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఖమ్మం డివిజన్ పరిధిలో బడ్జెట్ ఉన్నప్పటికీ దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.కల్లూరు డివిజన్ పరిధిలో బడ్జెట్ తక్కువగా వస్తుందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో పెండింగ్ ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకుని త్వరగా పంపిణీ చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తహసిల్దార్ తమ మండల పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రోహిబిటెడ్ భూముల జాబితా వివరాలను సెక్షన్ 22 ఏ1 క్రింద నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సరస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆమోదించిన దరఖాస్తులను ఆన్ లైన్ భూ భారతి పోర్టల్ లో ఇప్పటివరకు కొన్ని మాత్రమే దరఖాస్తులు మాత్రమే అప్ డేట్ చేశారని,మిగిలిన ఆమోదించిన దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, తహసిల్దార్ లు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ సరఫరా చేసే విద్యుత్తు లైన్ల ఏర్పాట్లపై పరిశీలించిన అధికారులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మధిర సబ్ డివిజన్ పరిధిలో ఎర్రుపాలెం మండలం వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానంగా సోలార్ విద్యుత్తు అందించే క్రమంలో భాగంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రాజుపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో ప్రస్తుతం ఉన్న వెంకటాపురం సబ్ స్టేషన్ కు సమీపంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయబోయే విద్యుత్తు లైన్స్ ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళా స్వయం సహాయక గ్రూపులకు ఆర్థిక స్వాలంబన చేకూర్చే విధంగా ఎస్ జి హెచ్ గ్రూప్ నిర్వహణలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి గావించి దానిని వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ, సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడిఈ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్ఫార్మర్స్ ఏఈ భోజ్య, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనూష, ఎర్రుపాలెం మండలం ఎండిఓ సురేందర్, ఏపీఎం హరి నారాయణ ఎర్రుపాలెం మండల కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సీఈవో నీ ఘనంగా సన్మానించిన మలుగుమాడు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి





**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** మండల పరిధిలో గల మలుగుమూడు సొసైటీలో గత కొంతకాలంగా సీఈవో గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన విలాసాగరపు వెంకటేశ్వర్లు ను ఖమ్మం డిసిసిబి డైరెక్టర్. అయిలూరు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మలుగుమూడు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన మోహన్ రెడ్డి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఎంతో నిబద్ధత కలిగిన అధికారి అని సొసైటీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన కొనీయాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు తల్లపురెడ్డి రత్నాలరెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు బీవీ అప్పారావు రామన్నపాలెం మాజీ సర్పంచ్ కొత్తపల్లి విద్యాసాగర్ కొత్తపల్లి ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ మార్కొపూడి వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్లు యరమల రవీందర్ రెడ్డి వేమిరెడ్డి వెంకటరెడ్డి రేళ్ళచర్ల వీరభద్రరావు రేళ్ళచెర్ల శ్రీనివాసరావు రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ స్టూడెంట్స్ క్యాపింగ్ డే సెరోమని

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి భాయ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం టేకులపల్లి లోని ఎం.పి.హెచ్. డబ్ల్యు.(స్త్రీ )ట్రైనింగ్ స్కూల్‌లో జిల్లా మేనేజర్ విజయలత ఆధ్వర్యంలో క్యాపింగ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. కళావతి బాయి హాజరై విద్యార్థినులను ఆశీర్వదించారు. జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డీ.పీ.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, వైద్యాధికారులు, బోధక సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థినులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని, తమ సేవలను సమాజానికి అంకితం చేయాలని,విద్యార్థినులు వైద్య సేవా ప్రమాణాలు తీసుకొని తమ వృత్తిపట్ల నిబద్ధతను ప్రకటించాలన్నారు .క్యాపింగ్ డే వేడుక ఎంతో ఉత్సాహంగా,గౌరవప్రదంగా సాగింది.

## ఖమ్మం నగర అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ అధికారులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న 60 అడుగుల రోడ్డుతో పాటు,పోస్ట్ ఆఫీస్ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేయడానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.ఈ రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, సంబంధిత దుకాణ యజమానులు, గృహ యజమానులకు మున్సిపల్ అధికారులు సమాచారం ఇచ్చి,తమ తమ షాపులు,గృహాలను తీసుకోవాలని సూచించారు.రోడ్డును ఆక్రమించిన దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు.ప్రజల సౌకర్యం దృష్ట్యా రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తిచేయడానికి సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నారు. రోడ్డు వెడల్పు పెరగడం ద్వారా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు సులభమైన రాకపోకలు సాధ్యమవుతాయి.ఖమ్మం నగర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ సహకరించాలని, నగరాన్ని శుభ్రంగా, ఉంచడంలో భాగస్వాములుగా నిలవాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**తల్లాడ, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం గోపాలపేట గ్రామం లో మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం పకీరమ్మ మాట్లాడుతూ హైదరాబాదులో జరుగు మహిళా సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి అని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం ఫకీరమ్మ జరిగిన తల్లాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పిలుపునిచ్చారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో మహిళలపై చదువుకుంటున్న పిల్లలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు మహిళలు పురుషులతో సమానంగా చదువులో కానీ ఉద్యోగరీత్యా కానీ టెక్నాలజీ రీచాగాని అన్ని విషయాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు అయినా కానీ మహిళలపై జరుగుతున్న దాడులు మరియు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వారిపై జరుగుతున్న దాడులు మరియు వారిపట్ల తోటి సిబ్బంది ప్రవర్తించే విధానం లో మార్పు రావాలని మహిళలను అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని ఆమె కోరారు. మహిళల విషయంలో ఎక్కడ ఏ సందర్భంలో ఏమి జరిగినా గాని ముందుండి నడిపించడానికి ఐద్వా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెరసాని లత, దొడ్డ పిన్ని నారాయణమ్మ, ఆలస్యం విజయ ఎల్లంకి లక్ష్మి, సోదా తులసమ్మ, గార్లపాటి యశోద, పొట్ల లక్ష్మి వేద విజయమ్మ, పేరసాని విజయ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాగమయి

- 20మందికి 5.50 లక్షలు చెక్కులు పంపిణీ



**సత్తుపల్లి అక్టోబర్ 23(ప్రజా జ్యోతి )** నిరుపేదలకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి, పెనుబల్లి,వేంసూర్, తల్లాడ, కల్లూరు మండలానికి చెందిన 20 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ..5,49,000లక్షల రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు అయ్యుండి, కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల,ఏదో ఒక రూపాన లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలు సారథ్యంలో ముందుకు నడిపిస్తున్నారని,అభివృద్ధికి ప్రదాతగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎల్ ఓ సి పత్రాలు అందచేసిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన 46 వ డివిజన్ కు చెందిన గోనెల వీరమ్మ ఆరోగ్య పరిస్థితి నీ గమనించిన 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ ఆమె యొక్క ఆరోగ్య పరిస్థితి ని యువ నాయకుడు తుమ్మల యుగంధర్ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన యుగంధర్ స్వయంగా ఆయన ఒక డాక్టర్ కావటం మూలంగా ఆమె యొక్క ఆరోగ్య పరిస్థితి తీవ్రతను అంచనా వేసి కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి 1,25,000 లక్ష పాతిక వేల రూపాయలు మంజూరు చేయించి ఆ యొక్క ఎల్ ఓ సి పత్రాన్ని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందచేసయడం జరిగింది.గతం లో కూడా మా 46 వ డివిజన్ పరిధిలో అనేక మందికి అత్యవసర పరిస్థితులలో లక్షల రూపాయల వ్యయంతో అందించే వైద్య సేవల ఎల్ ఓ సి పత్రాలను తుమ్మల యుగంధర్ అందచేసి వారి ప్రాణాలను కాపాడటం జరిగిందని, వారు నిండు నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని డివిజన్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ( CPI )శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ.



**కారేపల్లి, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :** డిసెంబర్ 26వ తారీకు ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఇంటింటికి సిపిఐ పార్టీ పేరుతో గురువారం కారేపల్లి క్రాస్ రోడ్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ అధికారం లోకి వస్తున్న బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారు. దేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏకమై పోరాటాల నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలో జరిగే శతాబ్ది ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభ విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్మిక రైతు విద్యార్థి యువజన ప్రజా సంఘాల మీద ఉన్నదని అందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శులు దల్ సింగ్, చెన్నం శెట్టి భూషయ్య, బొమ్మల కృష్ణ, మహిళా సంఘం నేత ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భానోత్ హరిచంద్ర ఘన నివాళులర్పించిన గుమ్మడి నరసయ్య



**కారేపల్లి, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయ పల్లి పంచాయితీ హోలియా తండకు చెందిన బానోతు రాంజి కుమారుడు బానోత్ హరిచంద్ర ఇటీవల మరణించినారు. గురువారం ఆయన దిశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, అరుణ అక్క, బానోతుహరిచంద్ర చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బానోతు రాంజీ కుటుంబానికి తీరని లోటు, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన వారి కుటుంబానికి మన ధైర్యం కల్పించారు. వారి కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల నాయకుడు గుగులోతు తేజ నాయక్, ధరావత్ సక్రు నాయక్, మాతృ నాయక్, పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం అన్ని విధాలగా ఆదుకోవాలి

- సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలో గల గుంటుపల్లి గోపవరం కొత్త గోపవరం గ్రామాలలోఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పత్తి,మిర్చి, వరి పంట పొలాలను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సీపీయం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ గతంలో నీటి కొరతతో, ఇప్పుడు ఆకల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే ఏ పంటకు ఈ అకాల వర్షాల వల్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని వ్యవసాయ శాఖ ఇతర శాఖలతో పంటల సర్వే చేసి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం కింద ఇవ్వాలని గతంలో కొనుగోలు చేసిన ఒడ్లు బోనస్ ఇంకా పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ బోనస్ ని రైతు ఖాతాలో వేయాలన్నారు. అధిక వర్షాలు అకాల వర్షాలు అతివృష్టి కారణంగా రైతు పండించే అన్ని రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే మధిర నియోజకవర్గన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, మెడ గాని తిరుపతిరావు, మందడపు ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణా సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం

- **జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్**
- **నవంబర్- 06 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, అర్హులైన మైనారిటీల కొరకు వివిధ రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థలను ట్రైనింగ్ పార్ట్ నర్ లుగా నియమించుటకు గవర్నమెంట్, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థతో అనుసంధానం అయి ఉన్న వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండి. ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వృత్తి శిక్షణ సంస్థల రిజిస్ట్రేషన్, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థతో అనుసంధానం కాపీలు, గడచిన 3 ఆర్థిక సంవత్సరాల ఇన్ కం ట్యాక్స్ రిటర్న్స్, ఆడిట్ రిపోర్ట్ లు, కేంద్ర,రాష్ట్ర ఏజెన్సీల నుండి గడచిన 3 సంవత్సరాల కాలానికి సంబంధించి పొందిన కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు,వర్క్ ఆర్డర్ కాపీలు, గడచిన సంవత్సర కాలానికి సంబంధించి ఉద్యోగ కల్పన క్రింద ఉద్యోగం పొందిన వారి సంబంధిత ధృవ పత్రాలు / బ్యాంక్ స్టేట్ మెంట్ లు దరఖాస్తుతో పాటు జతపరచాలని మైనారిటీ సంక్షేమ అధికారి అన్నారు.అర్హత గల వృత్తి శిక్షణ సంస్థలు, తమ దరఖాస్తులను వి. వెంకటాయపాలెం లోని కొత్త కలెక్టరేట్ ఆఫీస్ లో గల ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ,రెండో అంతస్తు ఎస్-29లో నవంబర్ 6వ తేదీ లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు 9704003002 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ గారు బేటి అయ్యారు . బాధితకుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు.ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రక్రియ మొదలుపెట్టారని,త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

- **మధిర తహసిల్దార్ రాంబాబు**



**మధిర ప్రజా జ్యోతి :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తహసీల్దారు రాంబాబు సూచించారు మహిళా శక్తి లో భాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిరాక్స్ షాపును ఆయన తహసిల్దార్ రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్ ఏపియం సత్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ పులి బండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుల దుంపా వెంకటేశ్వర రెడ్డి ఐకెపి సీసీలు రమాదేవి, పుల్లయ్య, మురళి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, భారతి, సీఈఓ శ్రీనివాసరావు, గ్రామ దీపికలు దారెల్లి రమాదేవి, లబ్ధిదారు కొరకప్పు నాగమణి, మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కాకరవాయి ముజాయితీపురం, సోలిపురం, పాలేరు, వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం కాకరవాయి ముజాయితీపురం సోలిపురం పాలేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు పక్క సమాచారంతో ట్రాక్టర్లను సోలిపురం నుండి తిరుమలయపాలెం మార్గమధ్యలో ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు నాలుగు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి సేఫ్ కస్టడీ కింద తహసిల్దార్ కు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కు ఇసుక రవాణా చేయాలంటే ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుం చెల్లించి కూపన్ ద్వారా తోలకాలు జరపాలని అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సయ్యద్ జానీని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



**కల్లూరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సయ్యద్ జానీ గత రెండు నెలలుగా మెడ నరాల వ్యాధితో బాధపడుతున్నాడు స్థానిక సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల 50 వేల రూపాయలు ఆపరేషన్ ఖర్చుకు గాను అందించడం జరిగింది.అలాగే త్వరగా ఆపరేషన్ జరుగుటకు స్థానిక ఎమ్మెల్యే నిమ్స్ హాస్పటల్ సిబ్బందితో మాట్లాడి జానీ కి మెరుగైన వైద్యం జరిగేటట్లు చేయడంలో కృషి ఫలితమే జానీ ఆరోగ్యం నిలకడగా ఉన్నది. సంతోషంగా జానీ తన స్వగృహానికి రావాలని పెద్ద బోయిన శ్రీనివాసరావు మరియు కృషి చేసి సత్తుపల్లి స్థానిక ఎమ్మెల్యే ద్వారా సహాయపడ్డారని జానీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన శ్రీనివాసరావు ఇజ్జ గాని సత్యనారాయణ ఈసూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రి నరసింహారావు ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం





**తల్లాడ, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో గురువారం మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు హాజరై పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప పడిపూజ లో భాగంగా గేయాలను పాడి ప్రత్యేక పూజలు చేశారు. 40 రోజులు పాటు అయ్యప్ప స్వాములు ప్రత్యేక ఉపవాసం ఉండి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు దాసరి వెంకటేశ్వరరావు, ఎర్రి రాఘవరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, దుగ్గిదేవర తిరుపతిరావు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

- **గ్రామాల అభివృధి మరియు రాజకీయ పరిణామాల మీద చర్చ**
- **దూప దీప నైవేద్యం పథకం అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



**ముదిగొండ అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ఆధ్వర్యంలో వనం వారి కృష్ణాపురం,ముత్తారం గ్రామాల అభివృద్ధి మీద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు దేవాలయ కమిటీ సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం లు మాట్లాడి పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు కొరకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల పై అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు,దూప దీప నైవేద్యం పథకం, గ్రామాల్లో అనేక అభివృధి కార్యక్రమాలు చేస్తున్నందుకు భట్టి విక్రమార్క కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేమన శతక పుస్తకాలను ఆవిష్కరించిన డాక్టర్ దయానంద్

**సత్తుపల్లి అక్టోబర్23(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేసారు. గురువారం సత్తుపల్లి లో జరిగిన ఈ కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ ఆషా సంస్థ ఆధ్వర్యంలో 2వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు వంద పద్యాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ మాతృభాష అభివృద్ధికి వేమన పద్యాలు ఎంతగానో ఉపాయోగపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

